బోనం..సంబరం

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చలు నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో పరిసరాలు సందడిగా మారాయి. మహిళలు, విద్యార్థినులు ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం

ఆలయం వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్న డీసీపీ స్నేహ మెహ్రా



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఆహ్వానిస్తున్న మాజీ చైర్మన్ వెంకటేష్



మీరాలంమండి అమ్మవారి శాంతి కల్యాణం






లాల్‌దర్వాజా ఆలయం వద్ద భక్తుల రద్దీ



అమ్మవారికి చేనేత పట్టుచీరను తీసుకొస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని



పూలంగి సేవలో మీరాలంమండి అమ్మవారు



గృహకల్ప భవన సముదాయంలో పూజలు చేస్తున్న కొండూరు గంగాధర్



బోనాల ఉత్సవాల్లో నాగార్జున హైస్కూల్ విద్యార్థులు



లాల్‌దర్వాజ అమ్మవారికి పూజలు చేస్తున్న గోల్కొండ మహంకాళి ఆలయ పూజారి సురేష్‌చారి తదితరులు



సహస్ర ఫలార్చన చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధి దినేష్,శిరీష దంపతులు



కోట మైసమ్మ ఆలయంలో అన్నదానం



అమ్మవారిని దర్శించుకున్న ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు



బోనాలు సమర్పిస్తున్న ఇంద్రాని మహావిద్యాలయ్ స్కూల్ విద్యార్థులు, డైరెక్టర్ మిథిలేష్‌కుమార్



మాతేశ్వరికి బోనాలు సమర్పించి సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ సునేత్ర కౌలే



భరతమాత ఆలయంలో సామూహిక కుంకుమార్చన



పూజల్లో జియాగూడ మహంకాళి చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్



వేడుకల్లో గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్‌యాదవ్, మాణిక్‌రావు, కోరి శైలేష్ కురుమ



ఉత్సవాల్లో లక్ష్మణ్‌రావు, ఇన్‌స్పెక్టర్ బాలు చౌహాన్



ఊరేగింపులో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆనంద్ గుప్తా తదితరులు



చండీ యజ్ఞంలో పాల్గొన్న రవీంద్ర కుమార్, కాంచన, అమృత్, సౌదర్య దంపతులు



వేడుకల్లో మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేని కేఆర్.రాజ్‌కుమార్



డబీర్‌పురాలో ఘటాల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కోట మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు బాబు రాజా, వెంకటేష్ తదితరులు

బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి



ధర్నా చేస్తున్న జడ్పీటీసీ చైర్మన్ సంతోష్ కుల్కారం

జియాగూడ: అగ్నిప్రమాదంలో తండ్రి, కూతుళ్ల మృతితో పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గృహిణికి ఒక్కొక్కరికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని మెదక్ జిల్లా వరిగొంత జడ్పీటీసీ చైర్మన్ సంతోష్ కుల్కారం డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వెంకటేశ్వరనగర్‌లో అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి ధర్నా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ జిల్లా వాస్తవ్యుడు బుతుకుతెరువు కోసం 20 ఏళ్ల నుంచి తిరుపతి ఫర్నీచర్ కార్ఖానాలో పనిచేస్తున్న శ్రీనివాస్ ముదిధిరాజ్, కూతురు శివప్రియ మృతి చెందినప్పటికీ యజమానికి ధనుంజయ అగర్వాల్ పట్టించుకోకుండా గుండెనొప్పి పేరుతో అపోలోలో చికిత్స పొందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ్, ఆదిలక్ష్మయ్య, నర్సిములు, ఆకుల సుదర్శన్, నాగరాజు, రాజేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌లకు బోనాల కో ఆర్డినేషన్ బాధ్యతలు



పూజల్లో నాంపల్లి తహసీల్దార్ మన్నే ప్రేంకుమార్, మధుసూదన్‌యాదవ్

చార్మినార్: 28న జరుగనున్న బోనాల సమర్పణ సందర్భంగా భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రభుత్వం రెవెన్యూ విభాగం నుంచి కో ఆర్డినేషన్ అధికారులుగా తహసీల్దార్‌లను నియమించింది. మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయానికి నాంపల్లి తహసీల్దార్ మన్నె ప్రేంకుమార్‌కు కో ఆర్డినేషన్ అధికారి బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ ఉపాధ్యక్షుడు మధుసూదన్ యాదవ్, కాట రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: ఎమ్మెల్యే కౌసర్



గోల్కొండ: అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో బల్దియా అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. సమయానికి పూర్తి కాని పనులు వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా మరింత ఆలస్యమవుతున్నాయన్నారు. ఏదేమైనా పూర్తి కాని పనులతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు జరుగుతున్న పనులను పర్యవేక్షించకపోవడం వల్లే కాంట్రాక్టర్లు పనులను సకాలంలో పూర్తి చేయడం లేదన్నారు. డీఈఈ రామకృష్ణ, ఏఈ ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

ధూల్‌పేట్‌లో గంజాయి పట్టివేత

జియాగూడ: ధూల్‌పేట్‌లో ఎక్సైజ్ పోలీసులు 1.3 కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ధూల్‌పేట్‌లోని బాలక్‌దాస్ మఠ్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న రాజ్‌కిరణ్ సింగ్‌ను ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద 1.3 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు చంద్రశేఖర్, రామకృష్ణ, భాస్కర్‌రెడ్డిలతో పాటు శ్రీధర్, ప్రకాష్, రాకేష్, మహేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తికి రెండేళ్ల జైలు

విజయనగర్‌కాలనీ: ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడికి పాల్పడ్డ నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష విధించిన ఘటన శుక్రవారం ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం..2022 మే 10న మెహిదీపట్నం నుంచి ఉప్పల్‌కు ఆర్టీసీ బస్సు నెం:(ఏపీ11జెడ్6262)ను రేతీబౌలి పిల్లర్‌నెంబర్ 38 వద్ద ద్విచక్రవాహనంపై వస్తున్న అబ్దుల్ సలాం ఢీకొని పడి స్వల్ప గాయాలకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న అతని కుమారుడు మహ్మద్ అబ్దుల్ రహీం (50) అక్కడకు వచ్చి బస్సు డ్రైవర్ డి.వెంకటేశ్వర్‌రెడ్డిపై దుర్భాషలాడుతూ అసభ్య పదజాలంతో దూషించాడు. అంతేకాకుండా అతని పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఐడీకార్డు రూ.1500తో పాటు కండక్టర్ నగదు బ్యాగ్‌ను కూడా లాక్కెళ్లేందుకు ప్రయత్నించాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన నాంపల్లి కోర్టు 1వ అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేషన్ నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.6 వేలు జరిమానా విధించాడు.

యువతితో అసభ్య ప్రవర్తన.. యువకుడిపై కేసు

గౌలిపురా: బట్టలు ఆరేస్తున్న ఓ యువతితో యువకుడు అసభ్యంగా ప్రవర్తించిన ఘటన మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం..సుల్తాన్‌షాహీకి చెందిన ఓ యువతి వద్దకు శుక్రవారం ఉదయం గుర్తుతెలియని యువకుడు వచ్చి నోరు మూసి అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో యువతి కేకలు వేయడంతో స్థానికులు, కుటుంబసభ్యులు రావడంతో యువకుడు ద్విచక్ర వాహనంపై పారిపోయాడు. యువతి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా 'కార్గిల్ విజయ్ దివస్'



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎయిర్ మార్షల్ చంద్రశేఖర్

సుల్తాన్‌బజార్: కేంద్ర సమాచార, ప్రసార శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, (సీబీసీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం 'కార్గిల్ విజయ్ దివస్'రజతోత్సవాలు జాంబాగ్‌లోని వివేకవర్ధిని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎయిర్ మార్షల్ బి.చంద్రశేఖర్ (రిటైర్డ్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్గిల్ విజయ దివస్‌పై ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..దేశం నీలో ఒక భాగమని విద్యార్థులు బాగా రాణిస్తే దేశం బాగుంటుందని సూచించారు. కార్యక్రమంలో శృతి పాటిల్, సదాశివ సాగ్రికర్, వీవీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విద్యాధర్, సీబీసీ డిప్యూటీ డైరెక్టర్ కరినా, అసిస్టెంట్ డైరెక్టర్ హరిబాబు, తరుణ్‌కుమార్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యాసరచన, ఉపాన్యాసం, చిత్రలేఖనం, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వైభవంగా రుద్ర సహిత త్రి శతచండీ మహాయాగం



చార్మినార్: బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో ఈనెల 7వ తేదీ నుంచి కొనసాగుతున్న రుద్ర సహిత త్రి శతచండీ మహాయాగం శుక్రవారం పూర్తయ్యింది. ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో 20 రోజుల పాటు దీక్షా పూర్వకంగా వేద పండితులతో ఈ పూజా కార్యక్రమాలు కొనసాగాయి. పసుపు, కుంకుమలతో పాటు 108 రకాల ఆయుర్వేద ఔషధాలు, సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి శత ఔషదీయుక్త మహాపూర్ణాహుతి, రుద్ర సహిత త్రి శత చండీ మహాయాగం పరిసమాప్తి అయ్యిందని గాజుల అంజయ్య తెలిపారు.

తెలంగాణ ప్రగతికి బడ్జెట్ దోహదం



మాట్లాడుతున్న గౌరి సతీష్

అఫ్జల్‌గంజ్: సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అన్నివర్గాల ప్రజలకు ఆమోదమైన బడ్జెట్‌ను తయారు చేశారన్నారు. దేశ చరిత్రలోనే విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించడం సంతోషకరమన్నారు. రూ.2.91 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్:1గా మారుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ బడ్జెట్‌ను చూసి జీర్ణించుకోలేకపోయారన్నారు. శ్రీనివాస్, భాస్కర్, ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

బోనాలకు మేయర్‌కు ఆహ్వానం



గౌలిపురా: మహంకాళి మాతేశ్వరి భరతమాత ఆలయం, కోట మైసమ్మ ఆలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కోరారు. ఈ సందర్భంగా ఆమెను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఆనంద్ రావు, ఉపాధ్యక్షుడు బి.వై.శ్రీకాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.

ధూల్‌పేట్ మహంకాళి బోనాలు ప్రారంభం



జియాగూడ: ధూల్‌పేట్ మహంకాళి బోనాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. 27న అమ్మవారి తొట్టెల, పోతరాజులతో ఊరేగింపుగా మంగళ్‌హాట్ నుంచి ధూల్‌పేట్ అమ్మవారి ఆలయానికి చేరుకుంటుంది. 28న తెల్లవారుజామున 4 నుంచి రాత్రి 11 గంటల వరకు బోనాల సమర్పణ, పూజా కార్యక్రమాలు, సాయంత్రం 3 గంటలకు జానపద సంగీతం, 4 గంటలకు రంగం భవిష్యవాణి, 5 గంటలకు పోతరాజుల గావు, సంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. 29న మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారి ఘటం, తొట్టెల, పోతరాజుల విన్యాసాలతో సాగనంపు ఊరేగింపు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని మహంకాళి టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వెంగాల రవీందర్ తెలిపారు. వైస్ చైర్మన్లు దండు ఘన్‌శ్యామ్, వెంకట్‌రావు, రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంప బ్రిజ్ మోహన్, కోశాధికారి మాణిక్ ప్రభు, రవీందర్, నరేందర్, పవన్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల చెక్కుల పంపిణీ



గౌలిపురా: బోనాల ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేసిన చెక్కులను శుక్రవారం కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి ఆలయాల కమిటీ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పాతబస్తీలోని ఆలయాల వద్ద బోనాల సందర్భంగా జీహెచ్ఎంసీ ద్వారా పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆలె భాస్కర్ రాజ్, బీజేపీ నాయకులు సుమన్ కుమార్ ముదిరాజ్, అశోక్, సురేందర్, వెంకటేశ్, కె.రాజ్ కుమార్, నరేందర్, యాదగిరి చారి, నాగరాజుగుప్తా పాల్గొన్నారు.

నియామకం

సుల్తాన్‌బజార్: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నగరానికి చెందిన లాలా సందీప్‌కుమార్ నియమితులయ్యారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గందమాల ఆనంద్‌కుమార్ గౌడ్ ఈ నియామక ఉత్తర్వును సందీప్‌కుమార్‌కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ..ఓబీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతానన్నారు. తనకు ఈ పదవి వచ్చేల సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

సన్మానం



గన్‌ఫౌండ్రీ: ఎర్రమంజిల్ ఫ్యామిలీ కోర్టు నుంచి షాద్‌నగర్ బదిలీ అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ డేనియల్‌ను శుక్రవారం ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. 11 ఏళ్లుగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 15వ కోర్టు మెజిస్ట్రేట్ జి.ఉదయ భాస్కర్, నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్ దీపారాణి, నార్త్‌జోన్, సౌత్‌జోన్, వెస్ట్‌జోన్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం



అబిడ్స్: 28న చుడిబజార్ మహంకాళి ఆలయంలో జరిగే 50వ బోనాల వేడుకలకు హాజరు కావాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డికి ఆల్ ఇండియా కాంగ్రెస్ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జయదీప్ యాదవ్, చైర్మన్ రియాజ్ పాల్గొన్నారు.

జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజల్లో రాకేష్ తివారి కుటుంబ సభ్యులు

చార్మినార్: బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయంలో అమ్మవారికి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆలయం కమిటీ చైర్మన్ రాకేష్ తివారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దేవతా మూర్తుల పూజలతో పాటు నవ చండీ హోమం తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. కార్యక్రమంలో శశాంక్ తివారి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



సయ్యద్ ఫారూఖ్ పాషా ఖాద్రి

అబిడ్స్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం మైనార్టీలకు అండగా నిలిచిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఫారూఖ్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మైనార్టీల కోసం రాష్ట్ర బడ్జెటలో రూ.3.003 కోట్ల నిధులను కేటాయించడం దేశ చరిత్రలోనే రికార్డు అన్నారు. మైనార్టీల కోసం రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నిధులు కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్‌కు, చైర్మన్ అజ్మతుల్లా ఉస్సేనీకు కృతజ్ఞతలు తెలిపారు.